అర్జీదారునితో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

మూలనపడ్డ 'మట్టి' పరీక్ష..!

మూతపడిన భూసారపరీక్ష కేంద్రం

- ఏళ్లుగా తెరుచుకోని భూసారపరీక్ష కేంద్రం
- మట్టి పరీక్షలకు అనంతకు రైతుల పరుగులు
- అన్నదాతకు ఉపయోగపడని అగ్రిటెస్టింగ్ ల్యాబ్
- పట్టించుకోని వ్యవసాయశాఖ అధికారులు

ప్రజాశక్తి-పెనుకొండ

రైతులు తమ భూముల మట్టి పరీక్ష చేయించుకోవడం చాలా ముఖ్యం. పోషకాలు అధికంగా ఉండే నేల మొక్కలు పెరగడానికి, అభివృద్ధి చెందడానికి, సమవృద్ధిగా పంటు పండించడానికి అవసరమైన ముఖ్యమైన అంశాలను అందిస్తుంది. భూసార పరీక్షల ద్వారా పోషకాలు తక్కువగా ఉన్న నేలలను గుర్తించి రైతులు వ్యవసాయ ఉత్పాదకతను పెంచుకోవచ్చు. ఎరువుల అవసరం గురించి అవగాహన కల్పిస్తుంది. పర్యావరణాన్ని రక్షిస్తుంది. మట్టి పరీక్ష ద్వారా పోషకాలు తక్కువగా ఉన్న భూమిని గుర్తించవచ్చు. తద్వారా రైతులు సరైన ఎరువులను వాడవచ్చు. పర్యావరణ కాలుష్యాన్నీ నివారించవచ్చు. ప్రజలు, రైతులకు ఉపయోగపడే భూసార పరీక్షలు పెనుకొండలో చేయాలంటే గగనమైపోయింది. అధికారుల నిర్లక్ష్యంతో ఏళ్లుగా భూసా పరీక్ష కేంద్రం మూతపడింది.

మట్టి పరీక్షలకు అనంతకు పరుగులు..

మార్కెట్ యార్డులో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఉన్న భూసార పరీక్ష కేంద్రం మూతపడింది. రైతుల పొలాల్లో మట్టి నాణ్యత పరీక్షించుకోవాలంటే అనంతపురానికి పరుగులు పెట్టాల్సిన దుస్థితి నెలకొంది. డివిజన్ కేంద్రంలో ఉన్న భూసార పరీక్ష కేంద్రంలో రొద్దం, సోమందేపల్లి, పెనుకొండ తదితర మండలాలు రైతులు మట్టి పరీక్షలు చేయించుకునే వారు. అధికారుల నిర్లక్ష్యంతో ఐదేళ్లుగా ఈ కేంద్రం మూతపడిపోయింది. రైతులు మట్టి పరీక్షలు చేయించుకోవాలంటే అనంతపురం వెళ్లాలి. రైతులు సొంతంగా డబ్బు ఖర్చు పెట్టుకుని మట్టి పరీక్షలు చేయించుకోలేని పరిస్థితులున్నాయి. భూసారం తెలీక సాగు చేసిన పంటలు దిగబడి రాక నష్టపాలౌతున్నారు. పంటల సాగుకు పెట్టిన పెట్టుబడి రాక అప్పుల పాలవుతున్నారు. మట్టి పరీక్షలు చేసి అవసరసరమైన ఎరువులు ఉపయోగిస్తే అధిక దిగుబడి వచ్చి రైతులకు నష్టం వాటిల్లకుండా ఉంటుందని రైతులు చెబుతున్నారు.

ఏళ్లుగా మూతపడిన భూసారపరీక్ష కేంద్రం

డివిజన్ కేంద్రంలో ఉన్న భూసారపరీక్ష కేంద్రం గత ప్రభుత్వ హయాంలో మూతపడింది. అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ల పేరుతో నూతన భవనాలు నిర్మించి, పాత పరీక్ష కేంద్రాలను మూతవేశారు. భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయశాఖ ఏడీ పర్యవేక్షణలో ఉంటుంది. ఇందులో ఒక వ్యవసాయ అధికారి, ఏఈఓలు పని చేస్తారు. ప్రస్తుతం మూతపడిని కేంద్రంలో ఉన్న మట్టి పరీక్షల పరికరాలు పాడైపోయాయి. అధికారులు అలసత్వంతో రైతులు ఇబ్బందులు పడాల్సివస్తోంది.

రైతులకు ఉపయోగపడని అగ్రిటెస్టింగ్ ల్యాబ్..

మార్కెట్ యార్డు అవరణలో అగ్రిటెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. ఈ ల్యాబ్ రైతులకు ఉపయోగపడడం లేదని పలు విమర్శలున్నాయి. టెస్టింగ్ ల్యాబ్ పెనుకొండలో ఉన్న మట్టి నమునాలకు పరీక్షలు చేయడంలేదు. దీంతో రైతులు మట్టి తీసుకుని అనంతపురంకు పరుగులు పెడుతున్నారు. వైసీపీ ప్రభుత్వం 2021లో ఈ అగ్రిటెస్టింగ్ ల్యాబ్ రూ.62 లక్షలతో నిర్మించింది. ఇందులో వ్యవసాయ అధికారి ఇతర సిబ్బంది పని చేస్తున్నారు. ల్యాబ్‌లో విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు, మట్టి నమునాలు పరీక్షలు నిర్వహించాల్సిఉంది. ప్రస్తుతం కేవలం విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల నమునాలు మాత్రమే పరీక్షిస్తున్నారు.

రైతులకు ఉపయోగపడని అగ్రిటెస్టింగ్ ల్యాబ్

భూసార పరీక్షలు నిర్వహించాలి

అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌లో విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల పరీక్షలు మాత్రమే నిర్వహిస్తున్నారు. భూసా పరీక్షలు ఇదే ల్యాబ్‌లో నిర్వహించాలి. మూతపడిన భూసార పరీక్షల కేంద్రం ప్రారంభించాలి.

హరి, రైతు సంఘం నాయకులు.

భూసార పరీక్ష కేంద్రం ప్రారంభించాలి

పెనుకొండలో మూతపడిన భూసార పరీక్ష కేంద్రం తిరిగి ప్రారంభించాలి. రైతులు మట్టి పరీక్షలు చేయించుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతులకు మేలు చేసేలా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలి.

రైతు శివయ్య, మావటూరు.

పట్టించుకోని వ్యవసాయశాఖ అధికారులు

భూసార పరీక్షలు చేయించడంలో వ్యవసాయశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మట్టి పరీక్షలు ద్వారా రైతుల పంటలకు అధిక దిగిబడి వచ్చేందుకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన అధికారులు విఫలమౌతున్నారు. ఫలితంగా రైతులు తీవ్రగా నష్టపోతున్నారు. మట్టి పరీక్షలు చేయించాలంటే ఖర్చుతో కూడుకున్న పని. అంత మొత్తం ఖర్చు చేసి స్థితిలో రైతులు లేరు. ప్రభుత్వం ఉచితంగా మట్టి పరీక్షలు చేసి రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తోంది. రైతులకు మేలు చేయాల్సిన అధికారులు వారిని విస్మరిస్తున్నారు.

మండల స్థాయిలోనే అర్జీలకు పరిష్కారం చూపాలి

కలెక్టర్ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-గార్లదిన్నె

ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్, ఎమ్మెల్యే శ్రావణిశ్రీ తెలిపారు. గార్లదిన్నె మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం పక్కన ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలో గార్లదిన్నె మండల స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి 360 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం రూరల్, రాప్తాడు, గార్లదిన్నె నుంచి ఎక్కువ మంది ఫిర్యాదుదారులు అనంతపురం కలెక్టరేట్‌కు వస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఆయా మండల కేంద్రాల్లోనే ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. మండల స్థాయిలోనే అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. భూముల ఆక్రమణపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ, డిఆర్‌ఒ ఎ.మాలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, తిప్పేనాయక్, మల్లికార్జున, ఆర్డీవో కేశవ నాయుడు, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి చెత్త సేకరణ తప్పనిసరిగా చేపట్టాలని, దీనిపై నిర్లక్ష్యం చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ హెచ్చరించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉపాధి హామీ పథకంపై డ్వామా పీడీ, ఎంపీడీవోలు, ఏపీడీలు, ఏపీఎం, ఆయా శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటి చెత్త సేకరణ పూర్తి స్థాయిలో అమలు జరగాలన్నారు. పంచాయతీ సెక్రటరీలు, ఈవోఆర్డీలు ఇంటింటి చెత్త సేకరణ ప్రతి గ్రామంలోనూ జరిగేలా బాధ్యత వహించాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనుల్లో ఎప్పటికప్పుడు పురోగతి చూపించాలన్నారు.

అర్ధనగ్న ప్రదర్శన చేస్తూ నిరసన తెలుపుతున్న శ్రీరామిరెడ్డి తాగునీటి కార్మికులు

శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం

కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

వేతనం, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. ఇందులో భాగంగా 37వ రోజైన సోమవారం కార్మికులు పట్టణంలోని పంప్ హౌస్ వద్ద అర్ధనగ్నంగా నిరసన ప్రదర్శన చేపట్టారు. వారు మాట్లాడుతూ తమకు ఇవ్వాల్సిన 30 నెలల పిఎఫ్, 7 నెలల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నెల నెలా వేతనం ఇవ్వకుంటే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. తమ సమస్యలను పరిష్కరించేంత వరకూ సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

హంద్రీనీవాపై బహిరంగ చర్చకు వైసిపి సిద్ధమా : విప్

ప్రజాశక్తి-రాయదుర్గం

కాలవ శ్రీనివాసులు

హంద్రీనీవా సుజల స్రవంతి పథకం చేపట్టడంలో ఏ ప్రభుత్వం ఏ మేరకు కృషి చేసిందో బహి రంగ చర్చకు వైసిపి సిద్ధమా అని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సవాల్ చేశారు. పట్టణంలోని తన నివాసంలో సోమవారం కాలవ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల సిఎం చంద్రబాబు జిల్లా పర్యటనపై వైసిపి నాయకులు అనంత వెంకట్రామిరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, శివరామి రెడ్డి చేసిన విమర్శలపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. రాయలసీమలో కరువుకు శాశ్వత పరిష్కారం కోసం అప్పట్లో ఎన్టీఆర్ గాలేరు-నగరి సుజల స్రవంతి, హంద్రీనీవా సుజల స్రవం తి పథకాల పేరిట ఒక్కొక్కటి 40 టీఎంసీల సామర్థ్యంతో 6 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, 25 లక్షల జనాభాకు తాగునీరు అందించాలనే ఉద్దేశంతో వీటిని ప్రారంభించారన్నారు. ఎన్టీఆర్ కలను సాకారం చేయడానికి గతంలోనే చంద్రబాబు సిఎంగా ఉరవకొండలో హంద్రీనీవా పథకానికి శంకు స్థాపన చేశారన్నారు. తొలి దశలో రూ. 1000 కోట్లు మంజూరు చేసి 2 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో 216 కిలోమీటర్ల మేర 37 శాతం పనులను ఏప్రిల్ 2017 నాటికి పూర్తి చేశారన్నారు. 2019లో వైసిపి అధికారం చేపట్టగా జగన్ 10వేల క్యూసెక్కులకు కాలువ సామర్థ్యాన్ని పెంచుతామని, సమాం తర కాలువ తెస్తానని ప్రగల్భాలు పలికి చెత్త జీవో తీసుకొచ్చి గంప మట్టి కూడా ఎత్తలేదన్నారు. పనులను ఎక్కడికక్కడ ఆపేశారన్నారు. మళ్లీ చంద్రబాబు సిఎం అయ్యాక హంద్రీనీవాకు బడ్జెట్‌లో రూ. 3,700 కోట్లు కేటాయించి మొదటి, రెండో విడత పనులు చేపట్టామన్నారు. జులై 10వ తేదీ నీరు విడుదల చేస్తామన్నారు. ఈ పథకం పూర్తయితే జీడిపల్లి రిజర్వాయర్ నుంచి బిటి ప్రాజెక్టుకు, పేరూరుకు కృష్ణా జలాలు తీసుకుపోవడమే కాక ఉరవకొండ నియోజకవర్గంలో 50 వేల ఎకరాలకు బిందు సేద్యం ద్వారా సాగునీరు అందించవచ్చు అన్నారు. ఆవులదట్ల బ్రాంచ్ కెనాల్ ద్వారా 10వేల ఎకరాలు, మాల్యాం బ్రాంచ్ కెనాల్ ద్వారా 20వేల ఎకరాలు అదనంగా ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు.

తూతూమంత్రంగా 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'

ప్రజాశక్తి-కుందుర్పి

ఫిర్యాదుల దినోత్సవంలో పాల్గొన్న ఐదుగురు అధికారులు...

ప్రతి వారం తరహాలోనే సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. అయితే అయిదుగురు అధికారులు మాత్రమే హాజరు కావడం మిగిలిన అధికారులు గైర్హాజరు కావడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉంటుంది. అయితే కుందుర్పిలో తమను అగిగేవారెవరూ లేరని అధికారులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమంలో ముగ్గురు నుంచి ఐదుగురు మాత్రమే హాజరవుతున్నట్లు తెలుస్తోంది. వారు కూడా చుట్టపు చూపుగా అలా వచ్చి సంతకం చేసి ఇలా వెళ్లిపోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో సమస్యలు వినే అధికారులే లేకపోతే అర్జీలు ఎవరికి ఇవ్వాలని గ్రామీణ ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటు న్నారు. సోమవారం హౌసింగ్ ఏఈ మారుతి, ఏపీఎం సర్దానప్ప, ఐసిడిఎస్ అధికారిణి లక్ష్మి, ఎంఇఒ తిప్పేస్వామి, మండల సర్వేయర్ మాత్రమే హాజరయ్యారు. మిగిలిన శాఖల అధికారులెవరూ అటువైపు రాలేదు. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి గైర్హాజరైన అధికారులపై చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రెడ్ ఆర్మీ విజయం స్ఫూర్తితో

మతోన్మాదాన్ని నిలువరిద్దాం

ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు నిర్వహించాలి
సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఫాసిజంపై రెడ్ ఆర్మీ విజయం స్ఫూర్తితో మతోన్మాదాన్ని నిలవరిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు తెలిపారు. అనంతపురంలోని కామ్రేడ్ గణేనాయక్ భవన్లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులను ఎం.బాలరంగయ్య అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. అనంతరం దడాల సుబ్బారావు మాట్లాడుతూ 1942 రెండవ ప్రపంచ యుద్ధం జర్మనీలోని హిట్లర్ పాసిజానికి వ్యతిరేకంగా రష్యాలో స్టాలిన్ నాయకత్వంలోని రెడ్ ఆర్మీ ఆధ్వర్యంలో వీరోచిత పోరాటం జరిగిందన్నారు. హిట్లర్ ఆక్రమించుకున్న దేశాలకు విముక్తి కల్పించారన్నారు. నేడు దేశంలో నయా పాసిజం, కార్పొరేట్ అనుకూల పరిస్థితులు కనబడుతున్నాయన్నారు. ఫెడరల్ విధానాన్ని, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ రాజ్యాంగాన్ని, లౌకిక స్వభావాన్ని, ఫెడరల్ వ్యవస్థను నామరూపాలు లేకుండా చేయాలని బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ కుట్రలు చేస్తోందన్నారు. కార్మికులు, రైతులు వ్యవసాయ కూలీలు, వత్తిదారులు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించలేని పరిస్థితుల్లో కేంద్రం ఉందన్నారు. ప్రభుత్వ ఆస్తులను తెగనమ్మి కార్పొరేట్లకు లాభాలను చేకూర్చడానికి ప్రయత్నిస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలను ఎండగడుతున్న ప్రజలకు పాసిజంపై విజయం ఒక దిక్సూచిగా కనబడుతోందన్నారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకునేందుకు రైతాంగంపై చేసిన మూడు చట్టాలు, లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు ప్రజానీకాన్ని అందర్నీ కలుపుకుని సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.నాగేంద్ర కుమార్, వి.సావిత్రి, వి.రామిరెడ్డి, ఎం.కృష్ణమూర్తి, ఆర్.చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మారుతి, ఆర్‌వి.నాయుడు, నాగమణి, నాగరాజు, భాస్కర్, మన్నీల రామంజి, వెంకట్ నారాయణ, పరమేష్, రమేష్, చంద్రిక, రామాంజినమ్మ, అశ్విని పాల్గొన్నారు.

కమనీయం లక్ష్మీనారసింహుని కళ్యాణం

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

మండలంలోని మల్లాపురం గ్రామంలో వెలిసిన శ్రీవిప్రమలై లక్ష్మీనరసింహస్వామి జయంత్యు త్సవాల్లో భాగంగా సోమవారం శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం కమనీయంగా నిర్వహించారు. ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు రామూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో అర్చకులు సుబ్రహ్మణ్యం, వేద పండి తులు హరిప్రసాద్, భరద్వాజ్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక సేవలు, అభిషేకాలు, అలంకరణ, పూజలు నిర్వహించారు. 11 గంటలకు మేళతాళాలు, భాజాభజంత్రీలు, వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా కళ్యాణం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కళ్యాణోత్సవ వేడుకల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న, కార్యదర్శి గురురాఘవేంద్రప్రసాద్, కోశాధికారులు సత్యనారాయణ, నరసింహులు, అకౌంటెంట్ వెంకటేశులు, సభ్యులు రామ్‌రెడ్డి, కమలాక్షుడు, గుర్నాథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పాలయ్య పాల్గొన్నారు.

సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చిన ప్రసన్నవెంకటరమణుడు

రాయదుర్గం : పట్టణంలో వెలసిన శ్రీప్రసన్నవెంకటరమణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారికి సూర్యప్రభ వాహనోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా కోటలోని వెంకటరమణస్వామి ఆలయం నుంచి వినాయక కూడలి మీదుగా లక్ష్మీబజార్ కూడలి వరకూ గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో బలిజ, మార్వాడి, బెస్త, కమ్మ, సనాతన హిందూ ధర్మం, సూర్యసేవా సమితి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ దరూరు పుల్లయ్య మృతి

ప్రజాశక్తి-అనంతపురం, ఉరవకొండ

దరూరు పుల్లయ్య

అనంతపురం మాజీ ఎంపీ ధరూరు పుల్లయ్య(86) సోమవారం నాడు బళ్ళారిలో తుది శ్వాసవిడిచారు. ఉరవకొండ నియోజక వర్గం వజ్రకరూరు మండలం ఛాయాపురం ఆయన స్వగ్రామం. 1939 జూన్ 20వ తేదీన ఆయన జన్మించారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం ఉన్నారు. 1977, 1980ల్లో అనంతపురం ఎంపీగా గెలుపొందారు. ఎంపీగా ఉన్నప్పుడు సాగునీరు, తుంగభద్ర జలాలు, హంద్రీనీవా, కరువు నివారణ కోసం ఎంతో కృషి చేశారు. ఈయన మృతిపై పలువురు నివాళి అర్పించారు. నీటి మళ్లింపుతోనే రాయలసీమ సస్యశ్యామలం అతుందని ప్రజాతంత్ర శక్తులతో కలిసి ఎన్నో పోరాటాలు సాగించారు. అనంతపురం నగరంలో ఏపీ లైటింగ్స్ పరిశ్రమను స్థాపించి ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారు. రెండుసార్లు ఎంపీగా గెలిచి అనంతపురం పార్లమెంటును ప్రగతి పథాన నడిపించేందుకు కృషి చేశారు. సిద్ధాంతాలు వేరైనా జిల్లా అభివృద్ధి కోసం పార్టీలు పక్కన పెట్టి, కమ్యూనిస్టు పార్టీ యోధుడు వికె.ఆదినారాయణ రెడ్డితో కలిసి పని చేశారు. ఆ కారణంగా అతని మరణానంతరం వికె.ట్రస్ట్ ఏర్పాటు చేయడంతో పాటు ఆయన పేరు మీదుగా వికె.ట్రస్ట్ భవనం నిర్మాణానికి తోడ్పాటు అందించారు.

నిబద్ధత కలిగిన నేత : విశ్వేశ్వరరెడ్డి

దరూరు పుల్లయ్య నిబద్ధత కలిగిన నేత అని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి కొనియాడారు. అనంతపురం పార్లమెంట్‌తో పాటు ఉరవకొండ నియోజకవర్గం, వజ్రకరూరు మండలం, ఛాయాపురం గ్రామాభివద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన ఒక తరం నాయకున్ని కోల్పోవడం బాధాకరం అన్నారు.

దరూరు పుల్లయ్య మృతికి సిపిఎం నివాళి

అనంతపురం మాజీ ఎంపీ దరూరు పుల్లయ్య మృతికి సిపిఎం నివాళి అర్పించింది. ఈ మేరకు ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ ప్రగాఢ సంతాపం తెలిపారు. దరూరు పుల్లయ్య జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల కోసం విశేషమైన కషిచేసిన గొప్ప నేత అన్నారు. ప్రముఖ ఇంజినీర్ శ్రీ రాధాకృష్ణయ్యతో కలిసి జిల్లా సాగునీటి వనరుల అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. రాజకీయంగా కాంగ్రెస్ పార్టీ అయినప్పటికీ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంపై కమ్యూనిస్టు పార్టీలతో చర్చించడం, అభిప్రాయాలను పంచుకోవడంలో ఆదర్శనీయమైన కషి చేశారని కొనియాడారు.

ఆందోళన కలిగించేలా సర్దుబాటు ప్రక్రియ:యుటిఎఫ్

డిఇఒ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

పాఠశాల విద్యాశాఖ చేపడుతున్న పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియకు స్పష్టమైన జీవోలు లేకుండా రోజుకో ఆలోచనతో జరుగుతున్న ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ అందరిలో తీవ్ర ఆందోళన కలిగిస్తోందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య విమర్శించారు. పాఠశాల పునర్వ్యవస్థీకరణ ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతుల రేషనలైజేషన్‌లో ప్రభుత్వం తీసుకుంటున్న అసంబద్ధ నిర్ణయాలను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక డీఈవో కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ వారం వారం గుర్తింపు ఉపాధ్యాయ సంఘాలతో నిర్వహిస్తున్న సమావేశాల్లో సమస్యలు ప్రభుత్వం దష్టికి తెచ్చినప్పటికీ అవి పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. జీవో 117 రద్దు చేసి దాని స్థానంలో కొత్త జీవో విడుదల చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో 1:20 ప్రకారం ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్‌లో 5 తరగతులు బోధించడానికి ఐదుగురు టీచర్లను నియమించాలన్నారు. విద్యార్థుల సంఖ్య 75 మించితే పిఎస్‌హెచ్‌ఎం పోస్టు అదనంగా కేటాయించాలన్నారు. విద్యార్థుల సంఖ్య 120కు మించితే 6వ ఎస్‌జిటి, ఆ పైన ప్రతి 30 మందికి ఒక ఎస్‌జిటి చొప్పున కేటాయించా లన్నారు. ఉర్దూ, మైనర్ మీడియం బోధించే ఉపాధ్యాయులను తెలుగు మీడియం ఎస్‌జిటి/ఎస్‌ఎ లతో కలిపి లెక్కించి పోస్టులు కేటాయించడం సరికాదని, ఆ పోస్టులు అదనంగా ఇవ్వాలని కోరారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య, జిల్లా కార్యదర్శి అర్జున్ సుబ్బరాయుడు ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ, ఈశ్వరయ్య, కోటేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

20 నుంచి 'కాలవ క్రికెట్ లీగ్'

ప్రజాశక్తి-రాయదుర్గం

ఈ నెల 20వ తేదీ నుంచి నియోజకవర్గ స్థాయిలో కాలవ క్రికెట్ లీగ్-2 ప్రారంభం అవుతుం దని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం లో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆసక్తి కలిగిన జట్లు ఈ నెల 18వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఎలాంటి ప్రవేశ రుసుము లేదన్నారు. మండల స్థాయిలో విజేత జట్టుకు రూ. 30 వేలు, రన్నర్స్ జట్టుకు రూ. 15వేలు అందజేస్తామన్నారు. నియోజకవర్గ స్థాయిలో విజేత జట్టుకు ఎన్టీఆర్ ట్రోఫీతో పాటు రూ. లక్ష నగదు, రన్నర్స్ జట్టుకు రూ. 50 వేల నగదు బహుమతి ఇస్తామన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

అధైర్య పడొద్దు... అండగా ఉంటాం..

నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త సాకే శైలజనాథ్

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సాకే శైలజనాథ్

ప్రజాశక్తి-పుట్లూరు

వైసిపి నాయకులు, కార్యకర్తలకు ఎవరూ భయపడొద్దని.. అండగా ఉంటానని తాముంటామని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీమంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ భరోసా ఇచ్చారు. సోమవారం మండలంలోని కోమటికుంట్ల, గరుగుచింతలపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఇందులో భాగంగా కోమటికుంట్లలో టిడిపి నాయకుల దాడిలో హత్యకు గురైన వైసిపి నాయకుడు ఎరికలయ్య కుటుంబం, గరుగుచింతలపల్లి గ్రామంలో గాయపడిన పెద్దన్నను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కక్షలకు దూరంగా ఉండాలన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా అభివృద్ధి చేయాలిగానీ, ప్రత్యర్థులపై దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్రంలో దాడులు అధికమయ్యాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బి.రాఘవరెడ్డి, సర్పంచులు రామకృష్ణారెడ్డి, ఓబులేసు, రామ్మోహన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, విష్ణునారాయణ, శింగనమల ప్రసాద్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

గో, శేష వాహనాలపై విహరించిన శ్రీవారు

ప్రజాశక్తి-ఉరవకొండ

మండలంలోని పెన్న అహోబిలంలో వెలసిన శ్రీలక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం గో వాహనంపై శ్రీవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా వేకువజాము నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఉభయ దేవేరులతో కలిసి శ్రీవారు మాడావీధుల్లో ఊరేగించారు. వాహనసేవ అనంతరం పల్లకిసేవ నిర్వహించారు. సాయంకాలం శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్‌బాబు, ఆలయ అర్చకులు ద్వారాకనాథ్‌స్వామి, గుండురావు స్వామి, ఆలయ సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

వాహనంపై విహరిస్తున్న పెన్నోబిలేసుడు

శ్రీవారి రథానికి ట్రయల్ రన్‌లి

రోడ్డు భవనాల శాఖ ఎఇ కావ్య పర్యవేక్షణలో లక్ష్మీనరసింహస్వామి రథానికి ట్రయల్ రన్ నిర్వహించారు. ఈనెల 17న మహా రథోత్సవం సందర్భంగా లోటుపాట్లను గుర్తించేందుకు ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ద్వారకా నాతాచార్యులు ఇతర అర్చకులు బందంతో కలిసి రథానికి పూజలు చేసి ట్రయల్ రన్ నిర్వహించారు.

శ్రీవారి రథాన్ని లాగుతున్న భక్తులు

అన్నేఫెర్రర్ కాలనీపై విచారణకు వినతి

కలెక్టర్‌కు విన్నవిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

అనంతపురం : అనంతపురం రూరల్ మండలం కురుకుంట వద్ద ఉన్న అన్నేఫెర్రర్ కాలనీపై విచారణ చేపట్టాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప కోరారు. సోమవారం గార్లదిన్నె మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013లో కొంతమంది ఎంఆర్‌పిఎస్ నాయకులు కలిసి కాలనీ ఏర్పాటు చేసుకున్నారన్నారు. 2018లో విచారణ చేపట్టిన అప్పటి అధికారులు కొంతమందికి మాత్రమే పట్టాలిచ్చారన్నారు. అయితే కొంతమంది దౌర్జన్యపరులు తమకు ఇచ్చిన స్థలాలను కబ్జా చేసి విక్రయించుకున్నారన్నారు. అలాంటి వారిపై విచారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జి.వెంకటశివుడు యాదవ్‌కు అభినందనలు

గుత్తి : ఎపి కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్‌గా నియమితులైన టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వెంకటశివుడు యాదవ్‌ను సోమవారం పలువురు అభినందించారు. గతరాత్రి టిడిపి అధిష్టానం వెంకటశివుడు యాదవ్‌కు ఎపి కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ పదవి కేటాయించిన విషయం తెలిసిందే. దీంతో గుత్తిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంబరాలు చేసుకున్నారు. గాంధీ కూడలిలో బాణాసంచా పేల్చారు. స్వీట్లను పంచిపెట్టారు. ఆయన నివాసానికి వెళ్లి శాలువా, పూలమాలలతో సత్కరించి అభినందించారు.

డివైఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా అశోక్ కుమార్

గుత్తి : అనంతపురంలో జరిగిన డివైఎఫ్‌ఐ 14వ జిల్లా మహాసభల్లో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్‌ఐ) జిల్లా ఉపాధ్యక్షుడిగా గుత్తికి చెందిన అశోక్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్‌ను సిపిఎం మండల కార్యదర్శి వి.నిర్మల, రైతుసంఘం నాయకుడు బి.రామకృష్ణ, ఐద్వా మండల కార్యదర్శి ఎన్.రేణుక, కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్, సిఐటియు మండల అధ్యక్షుడు ఎం.మల్లేష్, వ్యకాసం నాయకులు రేవతి, కవిత, మద్దిలేటి, నవీన్, అభినందనలు తెలిపారు.

'జయహో భారత్' విజయయాత్ర ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం

యాత్రలో పాల్గొన్న జనసేన నాయకులు

ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు తలపెట్టిన విజయ యాత్రను సోమవారం రామ్‌నగర్ కార్యాలయం వద్ద జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా ఛైర్మన్ టిసి వరుణ్ జెండా ఊపి ప్రారంభించారు. అదేవిధంగా వివిధ వాహనాల్లో 100 మందికిపైగా జనసైనికులు టీ.సీ.వరుణ్ ఆధ్వర్యంలో అనంతపురం నుంచి కుక్కి సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయానికి పయనమయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పొదిలి బాబురావు, భవాని రవికుమార్, జయరామిరెడ్డి, పత్తి చంద్రశేఖర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, కాయగూరల లక్ష్మీపతి, ఇండ్ల కిరణ్‌కుమార్, చొప్పచంద్ర, పురుషోత్తంరెడ్డి, జయమ్మ, కృష్ణమూర్తి, మేదర వెంకటేష్, కమటం వెంకటనారాయణ, లాల్‌స్వామి, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

'శ్రీరామిరెడ్డి' బకాయిలు చెల్లించే వరకూ సమ్మె

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఉమ్మడి అనంతరం జిల్లాలోని శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులకు బకాయి వేతనాలు, పిఎఫ్ చెల్లించేంత వరకూ సమ్మెను కొనసాగిస్తామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు స్పష్టం చేశారు. సోమవారం శ్రీరామిరెడ్డి కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంలో 600కు కుటుంబాలు 38 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. కార్మికులకు 25 నుంచి 40 నెలలు దాకా పిఎఫ్, 6 నుంచి 10 నెలలు దాకా జీతాలు చెలించలేదన్నారు.

ఆయా సమస్యలు పరిష్కరించాలని ఎన్నికసార్లు విన్నవించినా పట్టించుకుకోవడం లేదన్నారు. చేసేదిలేక ఏప్రిల్ 6వతేదీ నుంచి కార్మికులు సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందన్నారు. బకాయి వేతనాలు, పిఎఫ్ చెల్లించేంత వరకూ సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

శాస్త్రీయ పద్ధతుల్లో ఆధారాలు సేకరించాలి

అప్పుడే నిందితులకు పక్కాగా శిక్ష-ఎస్పీ

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ పి.జగదీష్

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

నేర స్థలంలో శాస్త్రీయ పద్ధతుల్లో ఆధారాలు సేకరించడం ద్వారానే నిందితుకు శిక్ష వేయగలుగుతామని ఎస్పీ పి.జగదీష్ సూచించారు. డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఫోరెన్సిక్ సైన్స్ ఎవిడెన్స్ మేనేజ్‌మెంట్‌పై పోలీసు అధికారులకు ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా నేరస్తుల శాస్త్రీయ గుర్తింపు కోసం నేర స్థలంలో ఎలా ఆధారాలు సేకరించాలి, వాటి ప్యాకేజింగ్, భద్రతా ప్రమాణాలు, సిరాలజీ, డిఎన్ఎ, టాక్సికాలజీ, సైబర్ ఫోరెన్సిక్స్ వంటి విభాగాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ టెక్నాలజీ ఊపందుకున్న ప్రస్తుత పరిస్థితుల్లో కేసుల దర్యాప్తును తప్పుదోవ పట్టించడానికి నేరస్తులు కొత్త కొత్త పద్ధతులను ఉపయోగిస్తున్నారన్నారు. అలాంటి వారిని సమర్థవంతంగా పట్టుకుని చట్టం ద్వారా శిక్షలు వేయించాలంటే పోలీసు అధికారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని దర్యాప్తు పద్ధతులపై లోతైన అవగాహన కలిగి ఉండాలన్నాని సూచించారు. ముఖ్యంగా ఫోరెన్సిక్ శిక్షణ వల్ల ఆధారాల విలువలపై స్పష్టత కలిగి, నేర విచారణను బలపర్చే శక్తి లభిస్తుందన్నారు. అనంతపురం ఆర్‌ఎఫ్‌ఎస్‌ఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజా రంగనాథరెడ్డి, ఫోరెన్సిక్ సైంటిఫిక్ ఆఫీసర్ సుధారాణి, సైంటిఫిక్ అసిస్టెంట్లు మురళీ, వెంకటేశ్వరరావు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డివి రమణమూర్తి, డీఎస్పీలు శ్రీనివాసరావు, రవికుమార్, వెంకటేశులు, సూర్యనారాయణరెడ్డి, జిల్లాలోని సిఐలు, ఎస్‌ఐలు, సైబర్ విభాగం, ఐటి కోర్ టీం, ఫింగర్ ప్రింట్స్ అధికారులు పాల్గొన్నారు.

'ఉపాధి' కల్పించి వలసలను నివారించాలి

వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వ్యకాసం నాయకులు

ప్రజాశక్తి-శింగనమల

ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో కూలీలకు విరివిగా ఉపాధి కూలీలు కల్పించి వలసలను నివారించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు 10 వారాలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అలాగే పనులు చేసే చోట కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. కావున వెంటనే వారంవారం ఉపాధి బిల్లులు చెల్లించడంతోపాటు పనులు చేసే చోట నీడ, నీరు, మజ్జిగ పంపిణీ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. అలాగే సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి రూ.600 కూలి పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకన్న, కేశన్న, మునెప్ప, రామాంజనేయులు, జయరాముడు, లక్ష్మీనారాయణ, లక్ష్మీనారాయణ, కుళ్లాయిస్వామి, నాగరాజు, సావిత్రి, ఆదినారాయణ, సూర్యనారాయణ, రామాంజి, సంధ్యారాణి, సుబ్బమ్మ, నిర్మల, సుధారాణి, కిష్టన్న, ధనలక్ష్మి, వీరాంజి, నరసింహుడు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో చిచ్చు పెడుతున్న వైసిపి

విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

ప్రశాంతంగా ఉంటున్న గ్రామాల్లో వైసిపి నాయకులు చిచ్చుపెట్టి కక్షలకు ఆజ్యం పోస్తున్నారని టిడిపి నాయకులు మండిపడ్డారు. సోమవారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందు గా వీరజవాన్ మురళీనాయక్‌కు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మామిడిచెట్లు నకడం, గడ్డివాములు కాలుస్తున్నారన్నారు. ఇవన్నీ గ్రామాల్లో మనస్పర్థలు రేపేందుకే వైసిపి నాయకులు చేస్తున్నారని విమర్శించారు. రెండురోజుల క్రితం బండిశూల తిరునాల ఉత్సవాల సందర్భంగా తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకరరెడ్డి వస్తే ప్రధాన కూడళ్లలో అదేపనిగా దాడులు చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. పోలీసులు హెచ్చరించినా వెళ్లకుండాఉండిపోవడంపై అంతర్యం ఏంటని ప్రశ్నించారు. అలాగే తాము కట్టిన ఫ్లెక్సీలను చించివేశారన్నారు. లక్షుంపల్లిలో ఏ పార్టీకి సంబంధం లేని వ్యక్తి గడ్డివామిని కాల్చారన్నారు. గ్రామాల్లో రెచ్చగొట్టేలా చేసి భయభ్రాంతులకు గురిచేయడమే లక్ష్యంగా వైసిపి నాయకులు పెట్టుకున్నారన్నారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు అలాంటి ప్రవర్తన మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కేశవరెడ్డి, దివాకరరెడ్డి, గంగరాజు, హరినాథ్‌రెడ్డి, నారాయణస్వామి, బాలిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, చిరంజీవులు, ఈశ్వరరెడ్డి, ముత్యాలరెడ్డి, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు అరియర్స్, దుస్తులు ఇవ్వాలి

కలెక్టర్‌కు సిఐటియు నాయకుల వినతి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలోని సివిల్ సప్లై ఎంఎల్ఎస్ పాయింట్ల హమాలీలకు 14 జీవో ప్రకారం అరియర్స్, దుస్తులు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, సివిల్ సప్లై హమాలీ కార్మికులు జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్‌వి నాయుడు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం గార్లదిన్నెలో నిర్వహించిన ప్రజా సమస్యలు పరిష్కార వేదికలో కలెక్టర్ వి.వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభం నేపథ్యంలో హమాలీల పిల్లలకు ఫీజు, ఇతర అవసరాల రిత్యా అరియర్స్, దుస్తులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ మేస్త్రీలు నారాయణస్వామి, ఇమ్మానుయేలు, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

చలివేంద్రం ఏర్పాటు

ఉరవకొండ : వై.భీమారెడ్డి, లలితమ్మ, ఉమాదేవి జ్ఞాపకార్థం సోమవారంఉరవకొండలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అభిమానులు ప్రారంభించారు. ఈ కార్యక్రమములో మాజీ సిపిడిఒ ఎం.రామంజనమ్మ, అమిద్యాల చెన్నబసన్నగౌడ్, ముష్టూరు ఎర్రిస్వామి, ఎం.రామాంజనేయులు, బ్రహ్మాసాయి, చంద్ర, ఎం.వన్నప్ప, ఓబులేసు, కె.పురుషోత్తం, బి.పురుషోత్తం, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులు కల్పించాలని వినతి

యల్లనూరు : మండల పరిధిలోని గడ్డంవారిపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాల ప్రజలకు ఉపాధి పనులు కల్పించాలని కూలీలో కోరారు. ఈమేరకు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమస్యల పరిష్కార వేదికలో ఎంపిడిఒ వాసుదేవరెడ్డికి ఆయా గ్రామాల కూలీలు వినతిపత్రం అందజేశారు. ఉన్నతాధికారులు స్పందించి ఉపాధి పనులు కల్పించాలని కోరారు. ఇందుకు ఎంపిడిఒ స్పందిస్తూ కచ్చితంగా అందరికీ వంద రోజుల ఉపాధి హామీ పనులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

రైతు ఆత్మహత్యపై విచారణ

ఉరవకొండ : విడపనకల్లు మండల పరిధిలోని కొట్టాలపల్లి గ్రామంలో ఇటీవల చోటు చేసుకున్న రైతు హరిజన రాముడు ఆత్మహత్య చేసుకున్న ఘటనపై వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు సోమవారం విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామాన్ని సందర్శించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య, ఎఇ రాఘవేంద్ర, ఎంపిఇఒ శివలత, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ ఎల్‌పి సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-బొమ్మనహాల్

స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం తహశీల్దార్ మునివేలు ఆధ్వర్యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో సమస్యలు వెల్లువెత్తాయి. మండలంలో గతంలో చేసిన రీ సర్వే వల్ల జాయింట్ ఎల్‌పిలు ఉన్న రైతులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను రెన్యువల్ చేయలేకపోయారు. వారికి ఇప్పుడు పావలా వడ్డీ వర్తించడంలేదు. రూ. 1.5 చొప్పున వడ్డీ జమ చేయాలని బ్యాంకు అధికారులు ఆదేశిస్తున్నారు. దీంతో రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు స్పందించి జాయింట్ ఎల్‌పిలను తొలగించి, వ్యక్తిగత ఎల్‌పిలను ఉంచాలని రైతులు విన్నవించారు. అలాగే భూ సమస్యలు పరిష్కరించాలని రైతులు కోరారు. స్పందించిన తహశీల్దార్ మాట్లాడుతూ కోర్టులో ఉన్న కేసులను పరిష్కరించడం రెవెన్యూ పరిధిలో సాధ్యం కాదన్నారు. రైతులందరూ సహకరిస్తే జాయింట్ ఎల్‌పిలను పరిష్కరిస్తామని తెలిపారు.

జవాను మృతికి నివాళిగా కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి-కుందుర్పి

దేశ సరిహద్దులో శత్రు దేశం పాకిస్తాన్ జరిగిన కాల్పుల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన జవాను మురళీనాయక్ వీరమరణం పొందిన విషయం తెలిసిందే. వీరజవాను మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ సోమవారం రాత్రి ప్రజలు కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టి మానవహారంగా ఏర్పడ్డారు. మురళీనాయక్ చిత్రపటానికి పూలమాల వేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

IN THE COURT OF II ADDL DISTRICT JUDGE: CUM: MOTOR VEHICLE ACCIDDENT CLAIMS TRIBUNAL KURNOOL, AT ADONI
MVOP No.15/2024

Between,
Boya Peekalagattu Hanumantha Reddy @ P.Hanumantha Reddy. ...Petitioner
V/s
Shaik Abdul Sattar and 2 others. ...Respondents

NOTICE TO RESPONDENTS No.2

To
Koppula Lakshmikantha Reddy
S/o Koppula Rameswara Reddy,
Hindu, Major,
Owner of the Lorry bearing No.AP39 T 8606,
Resident of H.No.1/531-8,
RR Homes, Titupalem, Tadipatri,
Anantapuramu District, A.P.
(RESPONDENT No.2)

Whereas the above named petitioner filed the above MVOP case against you No. 2 and others for recovery of accident compensation amount. You are hereby noticed to Respondents No.2 to appear before this Hon'ble Court on 15.05.2025 at 10.30 A.M. either in person or through an Advocate to file any objection. If you fail to appear, the case will be heard and decided ex-parte.

//BY ORDER OF THE COURT//
K.HANUMESH,
K.LAVANYA,
ADVOCATES FOR PETITIONER
ADONI, KURNOOL DIST.

భీమా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-ఉరవకొండ

కేక్ కోస్తున్న నాయకులు

జిల్లా ఖో-ఖో క్రీడా కమిటీ సంఘం అధ్యక్షులు, వైసిపి యువనేత వై భీమ్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం వజ్రకరూరు మండలంలోని కొనకొండ్ల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ముందుగా భారీ కేక్ కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వై.భీమ్‌రెడ్డి మంచికి మారుపేరుగా ఉన్నారన్నారు. అలాంటి ఆయన ఇలాంటి పుట్టిన రోజులను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఇకపోతే టోర్నమెంట్‌కు 78 జట్లు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్ర, రమణారెడ్డి, ఉన్నం మారుతి, పాపన్న, మునయ్య, తిరుపాల్, నంచర్ల లాలెప్ప, హోతూరు దేవేంద్ర, శ్రీలేఖ, బోయ తిమ్మప్ప, టోర్నమెంట్ ఆర్గనైజర్లు సీల్ హరి, ఎ.హరికృష్ణ, దినేష్, లోకేష్, ఆకుల రాజా, శివ, రాజశేఖర్ యాదవ్, చుక్కా రామాంజి, బ్రహ్మయ్య, గాలెక్క గారి సురేష్, కందనాతి దేవేంద్ర, గోపాలకృష్ణ, యు.హరి, కెబి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంసిఎ ఫలితాలు విడుదల

ఫలితాలను విడుదల చేస్తున్న అధికారులు

అనంతపురం : అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల పరిధిలో నిర్వహించిన ఎంసిఎ 2వ సంవత్సరం 2వ సెమిస్టర్ (ఆర్.20) రెగ్యులర్ ఫలితాలను సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వసుంధర, డిప్యూటీ కంట్రోలర్స్ అఫ్ ఎగ్జామినేషన్స్ డి.లలితకుమారి, వివిధ విభాగల ఆధిపతులు ఎం.రామశేఖరరెడ్డి, టి.నారాయణరెడ్డి, కళ్యాణిరాధ, అజిత, టి.నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా వీరనాగమ్మ ఉత్సవాలు

అనంతపురం రూరల్ : అనంతపురము రూరల్ మండలం, ఉప్పరపల్లి గ్రామ సమీపంలో నిర్వహించిన పాలవేరు వీరనాగమ్మ అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు చేసిన వారిలో సర్పంచు సావిత్రి శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ రమాదేవి భాస్కర్, వార్డు సభ్యులు అంజి, వైసిపి సీనియర్ నాయకులు ఆనందప్ప, తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై అవగాహన

పెద్దపప్పూరు : మండలం సోమనపల్లి గ్రామంలో అనంతపురం భూసార పరీక్ష కేంద్రం అధికారి శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో మట్టి పరీక్షలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా భూసార పరీక్షలు ఎలా చేయాలి.. ఎలాంటి యాజమాన్య పద్ధతులు పాటించాలనే విషయాలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఆరుతడి పంటలకు మూడేళ్లకు ఒకసారి, నీటి పారుదల పంటలకు మూడు పంటలకు ఒకసారి మట్టి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు, జూటూరు పిఎసిఎస్ సిఇఒ మహమ్మద్ రఫీ, మండల ఆర్‌ఎస్‌కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వీరజవాన్ మురళీనాయక్‌కు నివాళి

నివాళులర్పిస్తున్న శైలజానాథ్

నార్పల : యుద్ధంలో ప్రాణాలర్పించిన వీరజవాన్ మురళీనాయక్‌కు మాజీ మంత్రి శైలజానాథ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమవారం సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండాకు చేరుకుని మురళీనాయక్ సమాధి వద్ద అంజళి ఘటించారు. నివాళులర్పించిన వారిలో నాయకులు శివశంకర్‌నాయక్, పాలే జయరామ్‌నాయక్, జడ్పిటిసి నగేష్‌నాయక్, కృష్ణానాయక్, సర్పంచు మురళీనాయక్, ధనుంజయనాయక్, మహేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పైలేరియా బాధితుల రక్తపూతలు సేకరించాలి

యాడికి : జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు సూచనల మేరకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని పెద్దపేట గ్రామంలో పైలేరియా బాధితుల నుంచి రక్తపూతలు సేకరించారు. ఈ సందర్భంగా తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆరు టీములుగా ఏర్పడి ఒక్కో టీముకు 50 రక్తపూత నమూనాలు సేకరించినట్లు తెలిపారు. అనంతరం గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ జుబేదా, మేల్ సూపర్‌వైజర్ రామ్‌ప్రసాద్‌గౌడ్, ఎఎన్ఎంలు సరస్వతి, అనిల్, ఆశా కార్యకర్తలు నాగేశ్వరి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు మంజూరు చేయాలని వినతి

శింగనమల : శింగనమల మండల పరిధిలోని రాచేపల్లి రోడ్డు నుంచి గోవిందరావుపేట గ్రామానికి తారు రోడ్డు వేయాలని టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ కోరారు. ఈమేరకు సోమవారం గార్లదిన్నె మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, కలెక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో టిఎన్‌టియుసి రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాళ్ల నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

అలాగే లోలూరు క్రాస్ నుంచి మదిరేపల్లి వరకూ రహదారి ఏర్పాటు చేయాలని డివిజినల్ డివిఎంసి సభ్యులు బండారు కుళ్లాయప్ప కోరారు. ఈమేరకు సోమవారం గార్లదిన్నె మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, కలెక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

ఎడిసిసిబి ఛైర్మన్ కేశవరెడ్డికి శుభాకాంక్షలు

కేశవరెడ్డికి బొకే అందజేస్తున్న నాయకులు

శింగనమల : ఇటీవల ఎడిసిసి బ్యాంకు ఛైర్మన్‌గా నియమితులైన ముంటిమడుగు కేశవరెడ్డిని సోమవారం ఆయన నివాసంలో జనసేన నాయకులు తోట ఓబులేసు, తోట రామ్మోహన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొకే అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బుగ్గ-రాయలచెరువు రోడ్డుకు శంకుస్థాపన

యాడికి : మండల పరిధిలోని నిట్టూరు గ్రామంలో బుగ్గ-రాయలచెరువు వరకూ నిర్మించనున్న రోడ్డు పనులకు ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. రూ.4కోట్ల నాబార్డు నిధులతో రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు, మాజీ ఎంపిపి వేలూరు రంగయ్య, రవికుమార్‌రెడ్డి, పరిమి చరణ్, విశ్వం, తిరుపురం నీలకంఠ, గుండా నారాయణస్వామి, గండికోట లక్ష్మణ్, నాగమునిరెడ్డి, కోడూరు నీలకంఠారెడ్డి, కాంట్రాక్టర్లు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రస్తా సమస్యకు పరిష్కారం చూపాలని వినతి

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

పొలానికి వెళ్లే రాష్ట్ర సమస్య పరిష్కరించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు తహశీల్దార్ రజాక్‌వలికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం నాయకులు మాట్లాడుతూ మండల పరిధిలోని గంగాదేవిపల్లి గ్రామ పొలం సర్వేనెంబర్ 206లో దారి సమస్య ఉందన్నారు. గత ఏప్రిల్ 28న రైతులు నిరసన చేసి తహశీల్దార్ రజాక్‌వలికి వినతిపత్రం అందజేశామన్నారు. అయినా ఎలాంటి స్పందన లేదన్నారు. కావున వెంటనే స్పందించి దారిసమస్య పరిష్కరించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రైతుసంఘం మండల కార్యదర్శి రాజారామిరెడ్డి, గంగాదేవిపల్లి రైతులు నరసింహారెడ్డి, శివశంకర్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, రమేష్, గంగశేఖర్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, గంగన్న, ప్రసాద్, రత్నమయ్య, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టిడిపిని సంస్థాగతంగా బలోపేతం చేద్దాం : కాలవ

ప్రజాశక్తి-రాయదుర్గం

టిడిపిని సంస్థాగతంగా మరింత పటిష్ఠపరచటానికి తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పార్టీ శ్రేణులకు సూచించారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. కాలవ మాట్లాడుతూ కుటుంబ సాధికార సారథుల ఎంపిక ప్రక్రియ వంద శాతం పూర్తవడానికి సహకరించిన సభ్యులందరినీ అభినందించారు. బూత్ స్థాయి నుంచి వివిధ స్థాయిల్లో కమిటీలు ఏర్పా టు చేసుకోవాల్సి ఉందని గుర్తుచేశారు. త్వరలో మండల స్థాయి కమిటీలు కూడా ఏర్పాటు చేస్తామని, నాయకులు అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కమిటీల నియామక ప్రక్రియ పూర్తి కాగానే నియోజకవర్గ స్థాయిలో పార్టీ మినీ మహానాడు నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పురుషోత్తం, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు కురుబ హనుమంతు, హనుమంతరెడ్డి, లాలెప్ప, గిరిమల్లప్ప, బండి కృష్ణమూర్తి, టంకశాల హనుమంతు, బంగి శంకర్, క్లస్టర్ ఇన్‌ఛార్జి ఆనందరాజ్, పాటిల్‌మోహన్‌రెడ్డి, మారుతి, ఇనాయత్, సిద్ధప్ప పాల్గొన్నారు.